**తిరుమలై రవాణా సేవ మరియు తదితరులు**

**వర్సెస్**

**పి. సమియప్ప గౌండర్ మరియు ఇతరులు**

**జనవరి 24, 1997**

**(కె. రామ స్వామి మరియు జి.టి. నానావతి, న్యాయమూర్తులు)**

మోటారు వాహనాల నియమాలు.

నియమము 155- A (6) - అనుమతికి సమ్మతించుట – ప్రాంతీయ అభివృ ద్ధి అధికారి కారణాలు తెలుపాలి – ఆదేశాల యందు కారణాలు లేకపోవుట – ఉన్నత న్యాయస్థానము వాటిని చెల్లనివిగా మరియు ఉనికిలో లేనట్లుగా తీర్మానించుట – తీర్పు : ఉన్నత న్యాస్థానము యొక్క తీర్పు యందు, ఈ న్యాయస్థానము కలుగ చేసుకొనుటకు ఎలాంటి అన్యాయము లేదు.

సివిల్ అప్పీలు న్యాయ పరిధి: సివిల్ అప్పీలు నెం. 476-477/1997.

మద్రాసు ఉన్నత న్యాయస్థానము W.A Nos.1048-1049/1995 నందు 28-6-96 నాడు వెలువరించిన తీర్పుల నుండి, ఈ అప్పీళ్ళు స్వీకరించబడినవి.

అప్పిలెంట్ల తరపున శ్రీ సొలి J. సారబ్జీ, శ్రీ V.C. పలని స్వామి మరియు L.K. పాండే.

ప్రతివాదుల తరపున శ్రీ నంద కుమార్ ; శ్రీ V. బాలాజీ; శ్రీ A.T.M. సంపత్, శ్రీ A. మరియర్పుత్తమ్, మరియు శ్రీ V. కృష్ణ మూర్తి.

ఈ క్రింది ఆదేశాలు వెలువరించడమైనది.

CA.No. 476-477/97 @ SLP (C) Nos. 14713-14/96 లో.

అనుమతి మంజూరు చేయబడినది.

మేము ఇరు పక్షాల వాదనలను ఆలకించినాము.

నియమము 155-A (6) మోటారు వాహనాల నిబంధన ప్రకారము అధికారులు అనుమతులను మంజూరు చేయుటకు , వారి దరఖాస్తుల పైన , వాటిని గురించిన యోగ్యత లేదా అయోగ్యతలను పరిశీలించి, అనుమతులను మంజూరు చేయుటకు ఎలాంటి కారణాలు పేర్కొనవలసిన అవసరము లేదు , అని చెప్పుటకు ఎట్టి ఆదేశాలు మంజూరు చేయలేదు. ఉన్నత న్యాయస్థానము యొక్క ఒక ద్విసభ్య ధర్మాసనము, తన యొక్క ఇచ్చట ఆక్షేపించబడిన 28-6-1996 నాటి తీర్పు నందు ; 09-5-1984 నాడు జరిగిన కార్యవర్తన ములందు, వాటి ప్రకారము జారీ చేసిన 1-8-1984 నాటి ఆదేశములందు ప్రాంతీయ అభివృద్ధి అధికారి , ఎలాంటి కారణాలు నమోదు చేయనందున , అనుమతులను మంజూరు చేయుటకై, అట్టి ఆదేశాలు చెల్లవనియు మరియు ఉనికిలో లేని వాటిగా ఎ త్తి చూపింది. ఉన్నత న్యాయస్థానము ఈ క్రింది విధంగా గమనించింది.

> "ఇప్పటికీ మేము తెలిపిన విధంగా , రికార్డుల యందు ఎలాంటి కార్యవ ర్తనములు కానీ ఎలాంటి కారణములు కానీ ప్రకటించలేదు. మొదటి ప్రతివాదిని ఎన్నుకొనుటయందు కానీ ఇతర దరఖాస్తుదారుల విన్నపాలను తిరస్కరించుట యందు కానీ , కక్షిదారుల మధ్య ఎలాంటి అభిప్రాయ భేదాలు ఉన్నట్లుగా మరియు కార్యవర్తనము ఉన్నట్లుగా పేర్కొనబడలేదు."

పైన పేర్కొనబడిన వాదనల రీత్యా , మరియు ద్విసభ్య ధర్మాసనము యొక్క చట్టబద్ధత గూర్చి చేసిన వాదనల రీత్యా దాని యొక్క సామర్థ్యముపై ఎలాంటి ఆధారాలు తలెత్తవు. మా ఈ అభిప్రాయము రీత్యా , ద్విసభ్య ధర్మాసనము యొక్క తీర్పులో, మేము జోక్యము కలుగచేసుకొనవలసినంత చట్ట విరుద్ధత కలదని మేము అభిప్రాయపడలేకున్నాము.

CA No. 478/1997 @ SLP (C) 23207/1996 ను గురించి , ఉన్నత న్యాయస్థానము , అచ్చటి కార్యవర్తనములన్నియు చెల్లవని తీర్పు చెప్పుతూ రిట్ దరఖాస్తు కొట్టి వేసింది. ఈ పరిస్థితుల దృష్ట్యా, తాము కోరినట్లు ఎలాంటి రిట్ ను మేము జారీ చేయలేదు.

అందువలన అప్పీళ్లు కొట్టివేయబడినవి. ఖర్చులు లేవు.

అప్పీళ్లు కొట్టివేయబడినవి.